“నిశ్చయంగా జిహాద్’లలో ఉత్తమమైన జిహాద్ ఏమిటంటే కూృరుడు, అణచివేతదారుడు, దౌర్జన్యపరుడు అయిన పాలకుని ఎదుట న్యాయమైన మాట మాట్లాడటం.”

అబూ సయీద్ అల్ ఖుద్రీ రదియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి
వసల్లం ఇలా పలికినారు: “నిశ్చయంగా జిహాద్’లలో ఉత్తమమైన జిహాద్ ఏమిటంటే కూృరుడు, అణచివేతదారుడు, దౌర్జన్యపరుడు అయిన పాలకుని ఎదుట న్యాయమైన మాట మాట్లాడటం.”
[హసన్ హదీథు] [అబూ దావూద్, అత్తిర్మిదీ, ఇబ్నెమాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: అల్లాహ్ మార్గములో చేయు వివిధ రకాల జిహాదులలో, అత్యంత ఉత్తమమైనది, మరియు ప్రయోజనకరమైనది – అన్యాయానికి పాల్బడుతూ ఉండే, కూృరుడు, అణచివేతదారుడు, దౌర్జన్యపరుడు అయిన పాలకుని ఎదుట న్యాయమైన మాట మాట్లాడటం – ఎందుకంటే పాలకుని ఎదుట ఆ విధంగా మాట్లాడే వ్యక్తి ‘మంచి చేయమని ఆదేశించండి, చెడును నిషేధించండి’ అనే షరియత్ యొక్క ఆదేశంపై అనుసరించినాడు గనుక; అది అటువంటి పాలకుని ఎదుట నిలబడి మాట్లాడడం అయినా, లేక అతనికి లేఖ ద్వారా తెలియజేయడం అయినా, చర్య ద్వారా అతని అవగతమయ్యేలా చేయడం అయినా – ప్రజలకు లాభాన్ని చేకూర్చే, హానిని నివారించేది ఏదైనా కావచ్చు.

https://www.sunnah.global/hadeeth/te/show/3045